విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఎన్నికల సంఘం మార్గదర్శకాలతో ఓటరు జాబితా రూపకల్పన: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గ దర్శ కాలను కచ్చితంగా పాటిస్తూ ప్రత్యేక ఓటరు సవరణ, నమోదు కార్యక్రమాన్ని పటిష్టంగా చేపడుతూ పక్కాగా ఓటరు జాబితాను రూపొందించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ యం.హరి నారాయ ణన్ పేర్కొన్నారు. మంగళవారం అమరావతి సచి వాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని తన చాంబర్ నుంచి కలెక్టర్ హరినారాయణ న్ హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ కార్యక్రమం, ఫామ్ 6, 6ఎ, 7, 8 నమోదు వివరాలను సీఈఓ కు కలెక్టర్ వివరించారు. కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో 26488 ఓటరు క్లెయిమ్స్ వచ్చా యని, 12885 క్లెయిమ్స్ ను ఓటరు జాబితాలో అప్‌డేట్ చేయ గా, 10397 క్లెయిములు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. ఫామ్-6 కు సంబంధించి 14769 దరఖాస్తులు వచ్చా యని, ఫామ్-6ఎకు సంబంధించి ఒకటి, ఫామ్-7 కు సంబంధించి 5832 దరఖా స్తులు, ఫామ్-8 కు సంబంధించి 5886 దరఖా స్తులు వచ్చినట్లు చెప్పారు. ఓటరు చేర్పులు, మార్పులకు సం బంధించి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో ఓటర్ జాబితాను పక్కాగా రూపొందించేందుకు అవసరమైన కార్యాచరణ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ వెంకట నారాయణ మ్మ, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామ పీడీ వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రజల, రైతాంగ అవసరాలకు కట్టుబడి పని చేసే ప్రభుత్వం

- వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తమ ప్రభుత్వం ప్రజల, రైతుల అవస రాలకు కట్టుబడి పనిచేసే ప్రభుత్వమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు లోని విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో కార్యా లయ భవనానికి బుధవారం ఆయన శంకు స్థాపన చేశారు. 95 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించనున్న ఏడి, ఏఈ, ఈఆర్ఓ కార్యా లయ భవనానికి సంబంధించి గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ల నిర్మాణానికి ఆయన శంకు స్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ రైతులకు ఉచితంగా విద్యుత్ అందిం చడంతో పాటు, సిబ్బందికి వినియోగదారులకు ఇబ్బంది కలగ కూడదని నూతన భవనాలకు శ్రీకారం చుట్టామన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న భవనాల నిర్మాణానికి నిధు లు మంజూరు చేశామన్నారు. వైసీపీ అధికారం లోకి వచ్చాక అనేక విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ప్రారం భిస్తోంద ని తెలిపారు. అందులో భాగం గా ఇటీవల తోడేరులో సబ్‌స్టేషన్ ప్రారం భించి నట్లు చెప్పారు. మండ పంలో మరో సబ్ స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉంద న్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రెండు, మూడు ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ లు నిర్మించాలని అధికా రులు ప్రతిపాదనలు పంపా రన్నారు. పొదల కూరు, మనుబోలు విరువూ రులు ఓ సబ్ డివిజన్‌గా వస్తే పనులు చాలా సునాయా సంగా జరుగు తాయన్నారు. అధికారులు పను లపై దృష్టి సారించే అవకాశం ఉంటుంద న్నా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహ న్ రెడ్డి విద్యుత్తు కు సంబంధించి నిత్యం సమీక్షిస్తూ రైతాంగానికి, గృహ అవస రాలకు సంబంధించి ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. త్వర లోనే ప్రతి గ్రామానికి 24 గంటలు త్రీఫేస్ విద్యుత్ అందించేలా తగుచర్యలు తీసు కుం టున్నట్లు చెప్పారు. రైతులకు, ప్రజ లకు నాణ్య మైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఎక్కువ సంఖ్యలో సబ్‌స్టేషన్ లు ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. రైతులకు పగటిపూట తొమ్మిది గంటల పాటు విద్యుత్‌ను అందిస్తూ, వేల కోట్ల రూపాయల సబ్సిడీ అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కు తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతి నిధులు, ట్రాన్స్‌కో ఎస్ఇవెంకట సుబ్బయ్య, ఇఇ జయకృష్ణారెడ్డి, స్థానిక ఏడి సురేంద్ర బాబు, ఏఇ శ్రీకాంత్, సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.

యాసిడ్ విక్రయాలకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ

విశాలాంధ్ర-మర్రిపాడు: మహిళలపై జరుగుతున్న యాసిడ్ దాడులను నిర్మూలించే కార్యక్రమం లో భాగంగా యాసిడ్ ను విక్ర యిం చే దుకాణాలకు అనుమతులు తప్ప ని సరి అని మర్రిపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ పి.విశ్వనాథరెడ్డి దుకాణా దారు లకు సూచించారు. బుధవారం మర్రిపాడు మండల కేంద్రం లోని అన్నీ దుకాణాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొనబడునని దుకాణ యజమానులకు క్లుప్తంగా వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయించడం ద్వారా యాసిడ్ దాడులకు పాల్పడిన వారినే కాకుండా విక్రయించిన వారిమీద కూడా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలలో పోలీసు సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మహాశక్తితో టిడిపి విజయం తథ్యం

- పట్టణ మహిళా టిడిపి నేతలు

విశాలాంధ్ర - కావలి : మహాశక్తితో టిడిపి విజయం తథ్యమని కావలి పట్టణ మహిళా టిడిపి నేతలు పేర్కొన్నారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం భారీగా తెలుగు మహిళలు మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్నా రు. ముందుగా సాయిబాబా సన్నిధిలో మహిళలందరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా కావలి పట్టణ ట్రంకురోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకు న్నారు. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి, మహాశక్తి వర్ధిల్లాలి అంటూ మహిళలు నినాదాలు చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వైసిపి ప్రభుత్వమే కారణమంటూ మహిళ నేతలు ఆరోపణలు చేశారు. మహిళలకు రక్షణ లేదంటూ వాపోయారు. క్రిమినల్స్ అందలం ఎక్కితే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఈసారి మహిళా శక్తితో తెలుగుదేశం పార్టీని గెలిపించు కోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమం లో పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతితో, గోళ్ల అమర జ్యోతి, కొల్లూరు అశ్విని, రాధమ్మ, ఆయేషా, బత్తమ్మ, సుప్రజ , పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అన్నదానంకు రూ.2 లక్షలు విరాళం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచ ల కోన క్షేత్రం లో వెల సి న పెనుశిల లక్ష్మీ నరసింహ స్వా మి వారి దేవ స్థానం శా శ్వత నిత్య అన్నదాన పథకానికి యుఎస్ఏ వాస్త వ్యులు రెబాల గోపాలకృష్ణ రెడ్డి , ప్రమీల రెండు లక్షల రూపాయలు విరాళంగా దేవస్థానంకు అందిం చారు. సదరు మొత్తంను దేవస్థాన అన్నదాన బ్యాంక్ అకౌంట్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పెంచలకోన బ్రాంచ్‌లో డిపాజిట్ చేశామని కోవూరు జనార్దన్ రెడ్డి, సహాయ కమిషనర్, కార్య నిర్వాహణాధి కారి తెలిపారు.

గ్రంధిని పరామర్శించిన వంటేరు, మన్నెమాల

విశాలాంధ్ర - కావలి : రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు విలక్షణమైన నాయకుడుగా, ప్రజల ఆత్మీయుడు గా అందరి ఆదరాభిమానాలు పొందిన మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఏఎంసీ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి సతీమణి లక్ష్మీ కుమారి కాలం చెందడంతో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, కావలి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి లు బుధవారం గ్రంధి యానాదిశెట్టి ని పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. గ్రంధి యానాదిశెట్టి కుటుంబానికి భగవం తుడు ధైర్యం ఇచ్చి, యానాదిశెట్టి కి ప్రజా సేవ చేసే సంకల్ప బలం కల్పించాలని వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డి లు ఆకాంక్షను వ్యక్తం చేశారు. గ్రంధి యానాది శెట్టి కుమార్తె, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అలేఖ్య భర్త శ్రీకాంత్ తో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

కోటి కుంకుమార్చన మహా యజ్ఞం ప్రారంభం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసి అన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి రాయి ఆలయం లో బుధవా రం కోటి కుంకు మార్చన వైభవంగా ప్రారంభమైంది. ఆల యంలో గతంలో నిర్వ హించిన మహా కుంభాభిషేకం తో శక్తి స్వరూపిణిగా వెలు గొందు తున్న అమ్మ వారికి స్వాత చేకూర్చే మహాత్కార్యంలో భాగం గా కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికలో 54 మంది వేద పండితులు పాల్గొన్నారు . స్వామి అమ్మవార్ల గోత్రనామములతో కుంకుమార్చన శైవాగమన శాస్త్ర రీతిలో నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి ఆదేశాల మేరకు లోక కళ్యాణం విశ్వశాంతిని కాంక్షిస్తూ పవిత్ర శ్రావణమాసంలో 11 రోజులపాటు కోటి కుంకుమార్చన మహా యజ్ఞం లకు పూజోత్సవాలు ప్రారంభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. శ్రావణ లక్ష్మి కోటి కుంకుమార్చన వైదిక పర్వాలను ఆలయ అష్టభుజి తూర్పు ఈశాన్య దిశలో అర్చకులు వేద పండితులు రుత్విక్కుల బృందం సాంప్రదాయ రీతిలో జ్యోతి ప్రజ్వలన చేసి వినాయకుని తొలి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరుణామయి కామాక్షిస్తాయిని పట్టు వస్త్రాలు బంగారు ముత్యాలు ఆవరణలతో దివ్య మనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. స్వస్తి పుణ్యా వచనం చేసే చేశారు. పాలక మండల చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దేవస్థానం ఈవో డబ్బుకుంట వెంకటేశ్వర్లు ఉదయకర్తలు కుటుంబ సమేతంగా కుమను అర్చకుల చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం అమ్మవారి సహస్రనామ పట్టణాలతో కోటి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పవిత్ర శ్రావణమాసం అమ్మవారిని పూజిస్తే సకల శు భాలు కలుగుతాయని శాస్త్రం చెబుతుందని వేద పండితులు తెలిపారు. ఆలయ ఉద్ధార్టన అనంతరం ప్రత్యేక దినాలలో విశేష కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు సంకల్పిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఉభయకర్తలు , ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

సరైన ధృవపత్రాలు లేకుంటే చర్యలు: ఎస్ఐ

విశాలాంధ్ర-బిట్రగుంట: నిత్యం రాకపోకలు సాగించే వాహన చోదకులు సరైన ధృవపత్రాలు లేకుం టే చర్యలు తప్పవని బిట్రగుంట ఎస్ఐ శేఖర్ బాబు హెచ్చ రించారు. బుధవా రం సాయంత్రం బోగోలులోని రైల్వే గేటు కూడలిలో వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాకపోకలకు అంతరాయం కలిగేలా దుకాణాల వద్ద వాహనాలు నిలపడం సరి కాదని, ధృవపత్రాలు లేకపోవడం , మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసు కుంటా మన్నారు. బహిరంగ ప్రదేశాలు, మనుగడలో లేని నివాస గృహాలు కేంద్రాలుగా చేసుకుని మద్యం సేవించడం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినైనా ఉపేక్షించ బోమన్నారు. మహిళలపై జరుగుతున్న యాసిడ్ దాడు లను దృష్టిలో ఉంచుకొని మండలంలోని బ్యాటరీ వర్క్స్ యాసిడ్ దుకా ణా లలో తనిఖీలు నిర్వహించామని , అనుమతులు లేకుం డా ఎలాంటి విక్రయాలు నిర్వహించినా చర్యలు తీసు కుంటా మని ఆయన హెచ్చరించారు.

21, 22 డివిజన్ల టిడిపి నాయకుల సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాల యంలో 21,22 డివిజన్ల టిడిపి నాయకుల, కార్యకర్తలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో టిడిపిని మరింత బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరు సమిష్టి గా పనిచేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొ న్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపిని గెలి పించి నారా చంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో టిడిపి కార్యకర్తల సంక్షేమమే తమ లక్ష్యమని, ఆ దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి, టిడిపి నగర అధ్యక్షుడు మామిడాల మధు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కిలారి వెంకటస్వామి నాయుడు, తాటి వెంకటేశ్వర రావు, షంషుద్దీన్, సుబ్బ రాజు, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు తెలుపుతున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్య మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజక వర్గంలోని అన్ని మండలాల ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటిస్తున్న సమయంలో ప్రజలు తమకు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందచేస్తున్నారని, ఆయా శాఖల అధికారులు సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు ఎండార్సుమెంట్ తప్పని సరిగా అందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో ప్రజలు తెలుపుతున్న గ్రామ సమస్యలు, అభివృద్ధి పనులు, వ్యక్తగత సమస్యలను ఆయా శాఖల అధికారులు నిర్దిష్ట గడువులోగా పరిష్కరించి ప్రజలకు విషయాలను తెలపాలని, అభివృద్ధి పనుల కోసం కోరిన ప్రజలకు సైతం సమాధానం చెప్పాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాల కోసం అవసరమైన ధృవీకరణ పత్రాలు లేవని చెబుతుండడంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే 11 రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా మంజూరు చేసే విధంగా జగనన్న సురక్షను ప్రవేశపెట్టారని, నియోజక వర్గంలోని సచివా లయాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ధృవీకరణ పత్రాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. రెవెన్యూ సమస్యలను గుర్తించేందుకు వాలంటీరు, వీఆర్‌ఓలతో కలసి ఇంటింటా సర్వే నిర్వహించి జాబితాలను అందచేయాలని సూచిం చామన్నారు. ఆ జాబితాలను త్వరిత గతిన పూర్తి చేసి అందించేలా చూడాలని, నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చినట్లు వివరించారు. ప్రతి రెండు నెలలకొకసారి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై రివ్యూ సమావేశాలు నిర్వహించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులను ఈ సమావేశాలలో పాల్గొనేలా చూసి ప్రజల సమస్యలను తక్కువ వ్యవధిలో పరిష్కరించేందుకు కృషిచేయా లన్నారు. ప్రతి సమస్యకు సంతృప్తి కర స్థాయిలో పరిష్కారం లభించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం అందరు సమిష్టిగా బాధ్యత తీసుకోవాలన్నారు.

గ్రామ రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి..

తహశీల్దారుకు వీఆర్ఏల వినతి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కందుకూరు మండల తహశీల్దారుకి విఆర్ఏలు వినతి పత్రం అందించారు. గత నాలుగు సంవత్స రాల నుండి ప్రభుత్వం విఆర్ఏల సమస్యలు పరిష్కారం చేయ లేదని సమస్యలు పరిష్కారం చేయకపోగా డీఏలో కోత పెట్టారని అనేక సార్లు మొరపెట్టుకన్నా సమస్య పరిష్కారం కాకపోవటం తో అనివార్యంగా సమస్య పరిష్కారం కోసం వినతిపత్రం అంది స్తున్నామన్నారు. ఏపీ గ్రామ సేవకుల సహాయ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 21 22 తేదీలు కందుకూరు మండలం కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని ప్రధానమైన డిమాండ్లు కనీస వేతనం 21 వేలు రూపాయలు ఇవ్వాలని, వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, నామినిలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమిం చా లని, డి ఏ తో కూడిన కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ వీఆర్ ఏ లకు వీఆర్‌వో అటెం డర్, వాచ్‌మెన్ పోస్టులు ఇవ్వాలని విన తి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జై రాములు, బి వెంకటేశ్వర్లు, బ్రహ్మ నాయుడు, ఎం రమేష్, ఎస్కె కాలేషా, సుధాకర్ పాల్గొన్నారు. 21వ తేదీ ఉదయం 9 గంటలకు కందుకూ రు మండల కార్యాలయం వద్దకు వీఆర్ఏలు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

55వ బ్యాంకుల జాతీయకరణ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 19 జులై 1969 న 14 ప్రధా న ప్రైవేట్ బ్యాంక్ ల ను అప్ప టి ప్రధాని ఇందిరా గాంధీ జాతీయం చేశారు. బ్యాం కు ల జాతీయకరణ జరిగి 54 సంవత్సరాలు పూర్తి చేసుకుని 55 వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంలో నెల్లూరు జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా నెల్లూరు ప్రధాన శాఖ లో సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ .ఉదయ కుమార్ ,నెల్లూరు జిల్లా బ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ఉదయ్ కిరణ్ సింగ్, కార్యదర్శి సుమన్, ఎఐబిఓఏ నాయ కులు రఘురాం కుమార్, రిటైర్ అసోసియేషన్ నుండి ఎన్‌వివిఎస్ ప్రసాద్ ,ఇతర సంఘాల నాయకులూ, సభ్యులు, ఎఐబిఇఎ అనుబంధ సంఘాల నాయకులూ, సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సమావేశం లో సభ్యులను ఉదేశిస్తూ ఉదయ కుమార్ మాట్లాడుతూ ఎఐబిఇఎ పోరాటాలు, అప్పుడు ఉన్న రాజకీయ పరిస్థితులలో బ్యాంక్ లు జాతీయ కరణ చేస్తేనే ఈ దేశ ఆర్ధిక వ్యవస్థ పరిపుష్టం అవుతుందని, అట్టడుగు వర్గాలకి, రైతులకు, చిన్న వ్యాపారాలు చిన్న పరిశ్రమలు పెట్ట దలిచిన వారికీ ప్రయోజనకరంగా ఉంటుంది అన్న ఉదేశంతో ఈ బ్యాంకులను జాతీయం చేశారన్నారు. అనుకున్న విధంగా అప్పటి వరకు పట్టణాలకు,నగరాలకు మాత్రమ్ పరిమితం అయినా బ్యాకింగ్ రంగం ఈరోజున జాతీయకరణ తర్వాత మారుమూల గ్రామాలకు సైతం విస్తరించపడ్డాయి,ప్రత్యక్షంగా లక్షల్లో పరోక్షం కొన్ని కోట్ల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయి,రైతులకు , ఎస్‌హెచ్‌జిలకు ,చిన్న వ్యాపారస్తులకు కి, రుణాలు లభిస్తున్నాయి. పిల్లల పై చదువులకు,అదే విధంగా మధ్యతరగితి కల అయి సొంత ఇల్లు కోసం తక్కువ వడ్డీకి గృహ రుణాలు లభిస్తున్నాయన్నారు. కేంద్రం లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన వారు ప్రవేశ పెట్టె ప్రతీ స్కీం ని నూటికి నూరు శాతం ఇంప్లిమెంటు చేస్తున్నా యని, కేవలం ప్రభుత్వ రంగం లో ఉన్న బ్యాంకు లే అని ఏ ఒక్క ప్రైవేట్ బ్యాం కు కుడి ఇవన్నీ చేయట్లే దని తెలి పా రు. ఇలాం టి ప్రభుత్వ రంగ బ్యాంకు లను ప్రవే టీ కరణ చెయ్యా లని చూ స్తున్న ఇప్పటి ప్రభుత్వనిర్ణ యాన్ని తప్పుని సరిగావ్యతీరేకించాలని ,బ్యాంకు ప్రైవేట్ వ్యక్తు చేతుల్లోకి వెళితే మరల గతం లో ఉన్న పారిస్తుతులు ఎదురవు తాయని ఆయన పేర్కొన్నారు. సుమన్ మాట్లాడుతూ దేశ ఆర్ధిక వ్యవస్థ బలోపేతం అవ్వడానికి, 2008 లో అంతర్జాతీయ ద్రవోర్బణం వచ్చిన ప్పటికీ మన దేశ ఆర్ధిక వ్యవస్థ నిలబడటానికి గల ప్రధాన కారణం మన దేశం లో బ్యాంకింగ్ వ్యవస్థ ప్రభుత్వ రంగం లో ఉండటమే అని ఇవే బ్యాంక్ లు రేపు ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాలు చాల ఎక్కువ ఉంటాయని , వీటిని ప్రైవేటీస్ చేయకుండా జరిగే పోరాటాలలో సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు. రఘురాం కుమార్ ఎన్‌వివిఎస్ ప్రసాద్ ఇతర నాయకులు బ్యాంక్ జాతీయ కరణదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

వంగలపూడి అనితపై అసభ్యకర వార్తకు ఖండన

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: తెలు గు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు, పాయక రావుపేట మాజీ ఎమ్మెల్యే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితపై అసభ్యకర వార్తను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గం తెలుగు మహి ళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య పేర్కొన్నారు. టిడిపి కార్యా ల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వంగలపూడి అనిత టిడిపిలో క్రియాశీలకంగా పనిచేస్తూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆడబిడ్డలకు ఏ ప్రాంతంలో అన్యాయం జరిగినా వారికి , వారి కుటుంబానికి అండగా నిలబడుతూ జగన్ ప్రభుత్వంపై పోరాటం చేస్తుంటే చూస్తూ ఓర్వలేని , సహించలేని వైసిపి నాయకులు దిగజారి ప్రవర్తించిన తీరు దారుణమన్నారు. ప్రభుత్వంలో జరిగే లోపా లను ఎత్తిచూపిస్తూ ప్రజలపక్షాన నిలబడాల్సిన సూర్య దినపత్రిక వైసిపి నాయకుల మోచేతి నీళ్లుతాగుతూ మహిళలపై నీచమైన భాషలో వార్త ప్రచురించడాన్ని అభ్యంతరం వ్యక్తం చేశారు. వంగలపూడి అనిత రాజకీయాల్లోకి రాకముందు విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయురా లని అటువం టి మహిళను రాజకీయంగా ఇబ్బంది పెట్టా లనే దుర్మార్గపు ఆలోచనతో , మాన సికంగా కృంగ దీయాలనే తప్పుడు విధానం తో వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ చెప్పరాని భాషలో వార్తలు రాయ డమంటే రాష్ట్రంలోని మహిళా సమాజాన్ని కించ పరచ డమే నని సౌభాగ్య ఆరోపించారు. వైసీపీలో ఉన్న మహిళల పై ఇటువంటి సంఘటన జరిగినా ఖండిస్తామ న్నారు. వార్తపై మహిళా కమిషన్ స్పందించి , సుమోటోగా స్వీకరించి సూర్య యాజమా న్యంపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని సౌభాగ్య డిమాండ్ చేశారు. ఆ దినపత్రికపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు కందుకూరు నియోజక వర్గం తెలుగుమహిళా విభాగం తరఫున పోరాటం ఉధృతం చేస్తామని సౌభాగ్య మీడియా సమావేశంలో వెల్లడించారు. మీడియా సమావేశంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుమహిళా అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ , కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కంసాని మయూరి , క్రిస్టియన్ సెల్ అధికార ప్రతినిధి ఎండ్లూరి ఎస్తేరమ్మ , అత్తంటి శ్రీలక్ష్మి , రావి సరిత , ముప్పరాజు హారిక తొట్టెం పూడి అశ్విని పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారుల పై చర్యలు తీసుకోవాలి

- న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: తమ భూమిని ఆక్ర మించిన ఆక్రమణదారుల పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, పొదల కూరు మండలం చాటగోట్ల గ్రామ బాధితురాలు కె.మస్తానమ్మ అధికారులను కోరారు. ఈ మేరకు స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమా వేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. తా ము సుమారు 30 సంవత్సరాల నుంచి తమ గ్రామ సర్వేనెంబర్ 48.10లో 0.56 సెంట్ల భూమి తాము సాగు చేసుకుంటూ జీవనం సాగి స్తున్నామని తెలిపారు. తమ తల్లిదండ్రి ఆధీనం లో, సాగు బడిలో ఉన్న ఆ భూమి తన వివా హానికి గతంలో పసుపు కుంకుమ ద్వారా తనకు ఇచ్చారని తెలిపారు. తన స్వాధీనంలో ఉన్న ఆ భూమిలో తాము ఏళ్ల తరబడి వరి సాగు చేసు కుంటూ జీవిస్తున్నామని తెలిపారు. తాము సాగు చేసు కుంటున్న పొలం, పక్క గ్రామమైన చెర్లోప ల్లికి ఆ గ్రామ నివాసి గుడి వెంకటేశ్వర్లు ఆక్రమిం చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్ర మణపై గతంలో తాము కలెక్ట ర్ కు వినతిపత్రం అంద జేశా మని తెలిపారు. అనంతరం తమ గ్రామ అధికారులకు సమస్య పై పరిష్కారం చేయా లని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. తమ మం డల తహశీల్దార్, ఆర్ఐ, వీఆర్వోలకు పొలం సర్వే చేసి తమకు ఇవ్వాలని ఆదేశించా రన్నారు. అయినప్పటికీ తమకు న్యాయం జరగ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వంగా వచ్చిన భూమిని, ఆక్రమణదారుల చెరనుంచి విడిపించి, తమకు ఇచ్చే విధంగా ఉన్నతా ధికారులు చర్యలు తీసుకోవాలని వేడు కున్నారు. ఈ సమావేశంలో గ్రామస్తులు కే. పెంచలయ్య, కే.సునీల్, రేవతి, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామాయపట్నం పోర్టు భూసేకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర- బ్యూరో నెల్లూరు: రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాలు, భూ సేకరణ పై పోర్ట్ , రెవిన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. గుడ్లూరు మండలంలోని రామాయపట్నం పోర్టు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మహీధర్ రెడ్డితో కలిసి పోర్ట్, ఏపీఎంబి, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ముందు పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన అంశా లను పోర్టు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పోర్టు నిర్మాణం వల్ల నిర్వాసితులైన ఆవుల వారిపాలెం, మొండి పాలెం 2 గ్రామాలలో ఆర్అండ్ఆర్ కార్యక్రమాలు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మానవతా దృక్పథంతో, బాధ్యతతో పోర్ట్ అధికారులు ఆ గ్రామాలలో అవసరమైన సిసి రోడ్లు, తాగునీరు, పాఠశాల, అంగన్‌వాడీ, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కంపెనీ ఉన్నత అధికారులతో మాట్లాడి పనులు ఎప్పుడు ప్రారంభించేది? ఎప్పుడు పూర్తి చేసేది ప్రణాళిక తయారు చేసి గురువారం సాయంత్రానికి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ పోర్ట్ అధికారులను ఆదేశించారు. కర్లపాలెం ఆర్అండ్ ఆర్ అంశాలను సమావేశంలో చర్చించారు. పోర్ట్, రెవెన్యూ అధికారులు స్పందించి వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ప్రారంభించి 2నెలలు అయి నందున పిల్లల చదువులకు ఇబ్బంది అవుతున్నందున త్వరగా స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. పోర్ట్ ఉద్యోగాలలో స్థానికులకు అవకాశం కల్పించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిర్వాసితు లకు పునరావాస కార్యక్రమాలను రూ.13.5 కోట్లతో చేపడు తున్నామని ప్రతాపరెడ్డి కలెక్టర్ కు వివరించారు. పోర్టు నిర్మాణం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు వస్తా యని, ఈ ప్రాంతం అభివృద్ధి జరిగి ప్రజలకు మేలు జరుగు తుందన్నారు. రామాయపట్నం రోడ్డుకు భూములిచ్చిన రైతులకు పరిహారం చెక్కులను కలెక్టర్, ఎమ్మెల్యే అందించారు. కందుకూరి ఎమ్మెల్యే ఎం మహీధర్ రెడ్డి మాట్లాడుతూ వేగంగా మౌలిక వసతులు కల్పించి నిర్వాసితులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటు న్నామ న్నారు. కర్లపాలెం నిర్వాసితులకు భూ సేకరణ పూర్తి అయ్యిందని, డ్రాయింగ్స్ కూడా పూర్తయ్యాయన్నారు. పోర్టు పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని జనవరి నాటికి మొద టి షిప్‌ను తీసుకు తీసుకురావడానికి వీలుగా అరబిందో కంపెనీ వారు

పనులు వేగంగా చేపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భూమిపూజ చేసి ఒక సంవత్సరకాలం అయిందని, పనులు చాలా వేగంగా జరుగుతు న్నాయని, కలెక్టర్ స్వీయ పర్యవేక్షణలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదు గా దీన్ని ప్రారంభిస్తామని మహీధర్‌రెడ్డి చెప్పారు. అనంతరం రామాయపట్నంలో జరుగుతున్న పోర్టు పనులను కలెక్టర్, జేసీ పరిశీలించారు. కర్లపాలెం నిర్వాసితుల కోసం సిద్ధం చేసిన లే ఔట్ లను పరిశీలించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాద్, సబ్ కలెక్టర్ శోభిక, పోర్ట్ ఎండి ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ నాగార్జున ,జనరల్ మేనేజర్ భీముడు, వెంకటేశ్వర రెడ్డి పద్మావతి పలువురు పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

వందశాతం రాయితీపై విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని పోలినేని చెరువులో గ్రామ సర్పంచి యాళ్ల రాజ్యలక్ష్మి, కందు కూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అన సూయ అధ్వర్యంలో రైతులకు కంది రకం ఎల్ ఆర్ జీ 52 మిని కిట్స్ 100 శాతం రాయితీపై బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయా ధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ మండలానికి మొత్తం 3 క్వింటాళ్లు మంజూరయ్యాయని ఇవి మండలం లోని పోలినేని చెరువు, వలేటి వారిపాలెం, అంకభూపాలపురం గ్రామాలకు అవసరమైన రైతు లకు పంపిణీ చేస్తామన్నారు. గ్రామ రైతులు ఈ అవకాశాన్ని ఉపయో గించు కొని విత్తనాలను విత్తన శుద్ధి చేసి, అంతర పంటలు గా సజ్జ, లేదా మినుము, లేదా పెసర లేదా అలసందలు వేసి నాణ్యమైన అధిక దిగు బడులు పొందాలని సూచించారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అనసూయ మాట్లాడుతూ రైతులకు పచ్చి రొట్టె విత్తనాలు ఎరువుల జనుము , పిల్లి పెసర వినియోగం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. పీఎం కిసాన్ లబ్ధి పొందు తున్న రైతులు అందరూ ఈకేవైసీ చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్. రవీంద్ర, కైపు మల్యాద్రి, శనివారపు మాలకొండయ్య, రైతులు పా ల్గొన్నారు.

టీడీపీలో భారీగా యువత చేరిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ టీడీపీ లో యువత భారీగా చేరారు. వారికి కోటంరెడ్డి సోదరులు కండువా లు కప్పి ఆహ్వానించారు. నెల్లూ రు రూరల్ యువ నాయ కులు సందీప్, భాస్కర్, శ్రీకాం త్, బాదుల్లా, రాహుల్ సాయి, మస్తాన్ ఆధ్వర్యంలో వందలాది మంది యువకులు టీడీపీ లో చేరారు. ఉదయం భారీ ఊరేగింపుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయంలోకి యువత చేరుకుంది. అక్కడ కోటంరెడ్డి సోదరులు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కాకర్ల తిరుమల నాయుడు పార్టీలో చేరేవారికి కండువాలు కప్పి ఆహ్వా నించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో భారీ జన సందోహం, యువత కేరింతలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, రాష్ట్ర రైతు కార్యదర్శి గున్నయ్య జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

గిరిజన యువకుడి పై దాడి దారుణం

- గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు దుర్గాప్రసాద్

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: ఒంగోలు నగరంలో గిరిజన సామాజిక వర్గానికి చెందిన యువకుడు నవీన్ పై 9 మంది మానవ మృగాలు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా వ్యవహరించిన సంఘటన అతి దారుణమని నేటికీ సమాజంలో దళిత గిరిజనుల పై జరుగుతున్న దాడులకు నిదర్శమని గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ నెలరోజుల క్రితం సంఘ టన జరిగిన వెనువెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసిన చర్యలు లేకపోవడం దారుణమన్నారు. జరిగిన దాడిని చూస్తుంటే మనం నాగరికత సమాజంలో ఉన్నామా అది మా సమాజంలో ఉన్నామా? ఆదిమా సమాజంలో ఉన్నామా? అనే భావన కలుగుతోం దన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు స్పందించి నిందితులపై కఠిన చర్య తీసుకొని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ బూర్జువా ప్రభుత్వాలు తాము అధికారంలోకి వస్తే దళిత గిరిజన బలహీన వర్గాలకు అండగా ఉంటామని ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తదుపరి వారిని కనీసం మనుషుల్లాగా చూడలేదన్న వాస్తవాలకు ఒంగోలు లో జరిగిన సంఘటన నిదర్శనమన్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకోవాల్సిన పోలీసు లు ఎందుకు మౌనంగా వున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని సూచించారు. ఫిర్యాదు చేసిన అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాలను అనుసరించి పోలీసులు కేసు నమోదు చేశారని భయంతో ఆ తల్లి తన బిడ్డకు జరిగిన అన్యాయంపై మౌనం వహిస్తే ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వచ్చే అవకాశం లేదన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఉద్యమ బాట పడుతుందని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో సీపీఐ కందుకూరు నియోజక వర్గం బి సురేష్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్, ఎండ్లూరి వీరాంజ నేయులు పాల్గొన్నారు.

మోడీ దుష్ట పరిపాలన నుండి రైతులను, కర్షకులను కాపాడాలి

- అఖిలపక్ష రైతు సంఘం నాయకుల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: 30వ తేదీ విజయవాడలో జరిగే కర్షక కార్మిక సదస్సును జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బుధవారం నెల్లూరులోని సంతపేటలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం నాయకులు షేక్ షాన్వాజ్, చెరసాని కోటిరెడ్డి మూలే వెంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తున్నదని గతంలో రైతులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకు రావడంతో యావత్ భారతదేశం లోని రైతు లంతా ఒక్క తాటిపై నిలబడి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుదీర్ఘంగా సంవత్సర కాలం ఎండ, వాన, చలి అని చూడకుండా చేసిన పోరాట ఫలితంగా నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పి ఆ చట్టాలను తీసు కుంటామని హామీ ఇచ్చారని, అ హామీ ఇచ్చి నేటికి దాదాపు సంవత్సరకాలం దాటుతున్నా హామీగానే ఉంది తప్ప ఆచరణ రూపం దాల్చ లేదన్నారు. కొన్ని రకాల అలాంటి పంటలకు కనీసం మద్దతు ధరలు కూడా ప్రభుత్వం ప్రకటించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులకు ఇచ్చే కరెంటుకు మీటర్లు బిగించి తద్వారా రైతులను మరింత నష్టపరిచేలాగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చర్యలను రాష్ట్ర ప్రభుత్వం కూడా సమర్థించడం సరైందని కాదన్నారు. దీనిపై భారత దేశంలోని రైతు సంఘా లన్నీ ఒక తాటిపై నిలబడి పోరాటం చేస్తున్నా యని అందులో భాగంగా ఈనెల 30వ తేదీ విజయ వాడ లోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో జరిగే రాష్ట్ర సదస్సును జయ ప్రదం చేయాలని అదే విధంగా రైతుల పోరాటం తో పాటు కార్మిక సంఘాలు కూడా పోరాటం చేయాలని కార్మికులకు సంబం ధించి పోరాటం చేసి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వాటి స్థానాల్లో కేవలం నాలుగు కొత్త చట్టాలు తీసుకొచ్చి కార్మికుల జీవితాలపై దెబ్బ తీస్తుందని అందుకోసం కార్మిక, కర్షకులు ఐక్యంగా పోరాటం చేయాలని తలపెట్టిన ఉద్యమంలో భాగంగా 30వ తేదీ విజయ వాడలో జరిగే సదస్సుకు నెల్లూరు జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో రైతులు కార్మికులు పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాలకు చెందిన నాయకులు సిరాజ్, మున్నా , లీల మోహన్, రాజగోపాల్ ఓవి కృష్ణ నెల్లూరు రమణయ్యతో పాటు పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

విధులలో నిర్లక్ష్యం వద్దు: ఆర్డిఓ

విశాలాంధ్ర -జలదంకి: అధికారు లకు విధులలో నిర్లక్ష్యం మంచిది కాదని కావలి ఆర్డిఓ శీనానాయక్ స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో అధికార వికేంద్రీకరణ జరిగింద న్నారు. గతంలో రాష్ట్ర జిల్లా మండల స్థాయిలోనే పాలన ఉండేదని, శివాలయ వ్యవస్థ రావడంతో గ్రామస్థాయిలో పాలనా వికేంద్రీకరణ జరిగిందన్నారు. బుధవారం మండలంలోని కేశవరం పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ రావి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఆర్డిఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కేశవరం పంచాయతీ నుంచి పదుల సంఖ్యలో అర్జీలు కావలి ఆర్డిఓ ఆఫీస్ కు, జిల్లా కలెక్టరేట్ కు వస్తున్నాయన్నారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కరించడంతోపాటు, ప్రజలకు అవసరమైన ఎటువంటి సర్టిఫికెట్ల ను అయినా అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలను ప్రారంభించిందన్నారు. ఇప్పటికైనా సచివాలయ సిబ్బంది సమస్యలు గుర్తించి గ్రామ ప్రజల సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇకనుంచి మండల స్థాయి దాటి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కలెక్టరేట్ల వద్దకు వచ్చేలా చేయవద్దని అధికారులను ఆదేశించారు. పరిస్థితి మారకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఆర్డిఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ కనకదుర్గ భవాని, తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపీడీవో శ్రీధర్ బాబు, మండల వ్యవసాయ అధికారిని శైలజ, ఏపీవో శ్యామల, హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఎంఈఓ లు శ్రీధర్, నాగేశ్వరరావు , సచివాలయ సిబ్బంది, మాజీ సర్పంచ్ లేటి సుధీర్, వైసిపి నేతలు గద్దగుంట రవి, పొట్లూరు మాలాద్రి, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

క్షయ, టిబి వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-రాపూరు: రా పూరు మండలంలోని వేపి నాపి ఆరోగ్య కేంద్రంలో టీబీ, క్షయ వ్యాధి గ్రస్తు లకి పౌష్టికాహార ధాన్యా లు పంపిణీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ పెంచలయ్య ఆదే శాల మేరకు టీబీ నియంత్రణ అధికారి అమర నాథరెడ్డి ఆదే శాల మేరకు వేపినాపి ఆరోగ్య కేంద్రంలో బుధవారం పౌష్టికా హార ధాన్యాలు పంపిణీ చేశారు. 8 రకాల ఆహార పదార్థాలు పంపిణీ చేశామని వేపి నాపి వైద్యాధికారులు డాక్టర్ ప్రమీ ల రాజకుమారి, డాక్టర్ వివి సూర్య ధర్మేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ, క్షయ, సూపరువైజరు శ్రీనివాసులు, వేపి నాపి పిహెచ్‌సి సిహెచ్‌ఓ నజీమ్ మనీషా వేపినాపి వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య జిల్లా టీబి నియంత్రణ అధికారి అమర వేంద్రనాథరెడ్డి ఆదేశాల మేరకు, ప్రధాన మంత్రి టీబి ముక్తా భరత్ అభియాన్‌లో భాగంగా ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రియా వధన్ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార ధాన్యాలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ వ్యాధి గ్రాస్తులు క్రమం తప్ప కుండా పోషకాల, ధాన్యాలు, తప్పకుండా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈద మణి దీపిక, సీహెచ్ ఓ పి.శివరామయ్య, పీపీఎస్‌కెపి ఆరీఫ్, డీఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీమన్నారాయణ, సూపరు వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్లో దురాక్రమణ జరగలేదని నిరూపిస్తారా? : జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'సర్వేపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి పొట్టేళ్ల వాగు వద్ద మీ పేరుపై ఏర్పాటు చేసింది రియల్ ఎస్టేట్లో దురాక్రమణ జరగలే దని నిరూపించగలరా..?' అని జనసే న పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గును కుల కిషోర్ ప్రశ్నించారు. సర్వేపల్లి నియోజకవర్గం, శ్రామిక నగర్, పొట్టేళ్ళ వాగు దగ్గర కాకాణి గోవర్ధన్ రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన లేఔట్ లో మూడు ఎకరాలు దురాక్రమణ జరిగిం ది. ఆరు ఎకరాల లేఔట్ లో మూడు ఎకరాల భూమి రికార్డులో ఉండగా మూడు ఎకరాలు పొట్టేళ్ల వాగు అయితే ఏమి అసైన్డ్ భూమి ని ఆక్రమించి లేవుట్ వేశారు. ఎకరాల పంట పొలానికి నీరందిస్తున్న ఈ వాగు దురాక్రమణ హేయమైన చర్య.సామాన్య మానవుడు కష్టపడి సంపా దిం చుకొని అత్యవసరాలను కూడా వాయిదా వేసుకుం టున్న తరుణంలో వైసీపీ ఎమ్మెల్యేలు ఎప్పుడు అవసర మైతే అప్పుడు ప్రజా సంపదను, సహజ వనరుల ను దోచుకుని తింటూనే ఉన్నారు. గుర్తించిన ఈ ఒక్క లే అవుట్లోనే ఆరెకరాలలో మూడు ఎకరాలు దురా క్రమణ ఉంటే..ఈ నాలుగేళ్ల లో జరిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరూ గుర్తెరిగి స్థానిక రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు.

కళ్లెదుటే మట్టి మాయం!

- చలనం లేని రెవెన్యూ సిబ్బంది

విశాలాంధ్ర -వరికుం ట పాడు: వరి కుంట పాడు మండలం విరువూరు లో యథేచ్ఛగా మట్టి మాఫియా రెచ్చిపోతోందని ఇక్కడి మట్టి ని ప్రకాశం జిల్లా పామూరుకు తరలించి నిర్మాణంలో ఉన్న ప్లాట్ లకు పంపు తున్నారని ప్రజలు విమర్శి స్తున్నారు. ఈ ప్రాంతం పామూరు పట్టణానికి కూత వేటు దూరం లో ఉండటం తో మట్టి మాఫియా కు అడ్డు అదుపు లేకుండా పోయిందని పేర్కొంటు న్నారు. విరువూరు పశువుల మేతకు సంబంధించి సర్వే నెంబర్ 569 లో మట్టిని తరలించి పబ్బం గడుపు కుంటున్నారని, ప్రభుత్వానికి రావాల్సిన టాక్స్ అందక పోగా కొందరు పెద్దల ఆశీస్సులతో ఈ మట్టి మాఫియా బరి తెగిస్తోందని వాపోతు న్నారు. రాత్రి వేళల్లో, సెలవు రోజుల్లో ఈ బాగోతం జోరుగా సాగు తోం దని గతంలో పోలీసులకు పట్టుబడిన వారు, మరికొంత మంది విరువూరు పంచాయతీ లోని మట్టిని తరలిస్తున్నారని ఉన్నతాధికారులు ఈ మట్టి మాఫియాకు కళ్లెం వేయాలని కోరుతున్నారు. రెవెన్యూ అధికా రులు ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారో తెలియడం లేదని గ్రామస్తులు పేర్కొంటు న్నారు. దీనిపై అధికారులు స్పందించాల్సిన అవసరం వుంది.

నేడు ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతిలపై అవగాహన

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి బొల్లినేని క్యాంపు కార్యాలయంలో టిడిపి ఆఫీస్ లో గురువారం ఉదయగిరి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బొల్లినే ని వెంకట రామారావు సూచనల మేరకు టీడీపీ ఆఫీస్ ట్రైనర్స్ ద్వారా నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చెంచుల బాబు యాదవ్, పరిశీలకులు వికాస్ హరికృష్ణ ఆధ్వర్యంలో ఉదయం తొమ్మిది గంటలకు కలిగిరి, జలదంకి, కొండాపురం, వింజమూరు మండలాలు మధ్యాహ్నం నుండి చెంచుల బాబు యాదవ్ అతిథి గృహంలో ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలకు ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్, మన టీడీపీ పై పార్టీ ఆఫీస్ ట్రైనర్స్ ద్వారా అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు తప్పని సరిగా హాజరు కోరారు.

శ్రీ జ్ఞాన సరస్వతి స్మార్త వైదిక విద్యా పాఠశాల ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చక్రాల వారి ట్రస్ట్ వారు నిర్మించిన ఆది శంకర ధ్యాన మందిరంలో బ్రహ్మశ్రీ గుండాపంతుల రామ సుబ్ర హ్మణ్య శర్మ ప్రధా న ఆచార్యులుగా శ్రీ జ్ఞాన సరస్వతి స్మార్త విద్యా పాఠశాల ప్రారంభమైంది. శంకర భగ వత్పాదు ల వారికి పరివేష్ఠిత శిష్యులకు, శివపంచాయ తనంనకు పుష్పమాలలు సమర్పించి స్తుతించి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా సమయా నంద నాథ స్వామి శుభాశీస్సులు అందిస్తూ ధ్యానమందిర, ట్రస్ట్ భవన్ ప్రాశస్త్యం గురించి ప్రస్తావించి, జగద్గురు ఆదిశంకరాచార్య, లలితా పరమేశ్వరి కృపా కటాక్షములతో, రామ సుబ్రహ్మణ్యం లాంటి సద్గురు దృఢ సంకల్పంతో దిన దిన ప్రవర్ధ మానం అవుతుందని సుశిక్షితులైన పురోహితులు తయారై ధర్మపరిరక్షణ చేస్తారని తెలిపారు. మేనేజింగ్ ట్రస్టీ చక్రాలు ఆనంద్ కుమార్ ఈ పాఠశాల ప్రారం భంతో తమ ఆశయంలో తొలిమెట్టు ఎక్కామన్నారు. రామ సుబ్రహ్మణ్య శర్మ సారధ్యంలో నిరంతరం కొనసాగాలని, ఇందుకు కృషి చేసిన పారా గురు వేంకట శ్రీధరశర్మ రామాయణం మణిశంకర్ శర్మ, మైపాడు తేకూరు రాజాశర్మధన్యులని తెలిపారు. ముఖ్య అతిథులను రామసుబ్ర హ్మణ్యం పార శ్రీధర్ శర్మపుష్పాలు, దుశ్శాలువలతో సత్కరించా రు ప్రధాన ఆచార్యులు గుండా పంతుల రామ సుబ్రహ్మణ్యం తొలి పాఠంగా స్నానానికి, భస్మధారణ, పంచెకట్టు, సంధ్యా వందనం, గాయత్రీ మంత్ర ప్రాశస్త్యం, పురోహితులు ఆచరించ వలసిన ముఖ్యధర్మాచరణల గురించి తెలిపి స్వస్తి వాచకం తో ముగించారు. పదిమంది విద్యార్థులు హాజరయ్యారు.

విశ్వరూప మహాసభకు మాదిగలు సిద్ధం కావాలి

విశాలాంధ్ర- నెల్లూరు:మండల కేంద్రమైన కలిగిరి ఆర్ అండ్ బీ బంగ్లాలో ఉదయగిరి నియోజకవర్గ ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పి అనుభందాల సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం కలిగిరి మండలం ఎంఆర్‌పీఎస్, ఇంచార్జ్ - నందిపోగు వెంగలరావు మాదిగ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవ మాదిగ, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగష్టు లో హలో మాదిగ చలో హైదరాబాద్ లో లక్షలాది మందితో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతానికై మాదిగల సత్తా ఏమిటో నిరూపించాలని అందుకు ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలని గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని నిర్మించేందుకు జరిగే పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రావినూతల చినరాములు మాదిగ,కలిగిరి ఎంఇఎఫ్ నాయకులు గోసాల కొండలరావు మాదిగ ఎంఎస్‌పి సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎంఎస్ జిల్లా కో కన్వీనర్ మంద సుజాత, ఎంఎస్‌పి కలిగిరి మండలం ఎంఎస్‌పి కన్వీనర్ రోడ్డా హాజరత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో ఆజాద్ సెంటర్లో ఐలాండ్

- ఎమ్మెల్యే అనీల్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం లోని ములు మూడి బస్టాండ్ వద్ద రూ. 50 లక్షలతో నిర్మిం చబోవు ఆజాద్ సెంటర్ లో ఐలాం డ్ కు నగర శాసన సభ్యు లు డాక్టర్ పి. అనీల్ కుమార్ శంకు స్థాపన చేశా రు. ఐలాండ్ జంక్షన్ అభివృద్ధితో పాటు ఐలాండ్ కు కలిసే 5 రోడ్లను వేస్తామని అలాగే ములుమూడి బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి. ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు వేలూరు మహేష్, పోట్లూరి రామకృష్ణ ఆచారి, మొగళ్ళపల్లి కామాక్షి దేవి, వైసీపి నాయకులు వందవాశి రంగా, లతోపాటు స్థానిక సిపిఐ నాయకులు సిరాజ్, అజీజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శాసనసభ్యులు అనిల్ తో ఆజాద్ సెంటర్ అభివృద్ధికి మరింత నిధులు కేటాయించాలని కోరగా ఎమ్మెల్యేఅనిల్ తప్పక సహకారం అందిస్తానని వారికి హామీ ఇచ్చారు.

నారాయణ గెలుపును ఎవరూ ఆపలేరు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎంత మంది పార్టీ వీడినా నారాయణ గెలుపును ఎవరూ ఆపలేరని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. 40 లక్షల లతో టిడిపి నేతల్ని ఎమ్మెల్యే అనిల్ కొనుగోలు చేస్తున్నాడని, నారాయణని గెలిపించాలని అధినేత చంద్రబాబు రెండు సార్లు తనను పిలిపించి మాట్లాడారన్నారు. నారాయణ గెలుపు కోసం.. క్యాడర్ సంక్షేమం కోసం అవసరం అయితే కత్తి పట్టు కుని రక్షణ గా ఉంటాను. కురుక్షేత్ర యుద్ధం కోసం తాము సిద్ధంగా ఉన్నా మన్నారు. అబ్దుల్ మస్తాన్‌ని ఎంత గానో నమ్మానని, కానీ తనను మోసం చేశాడని, పార్టీ మారను అంటూనే వైసీపీలో చేరా డన్నారు. టీడిపి గొప్పతనం, నారా యణ విలువ తెలియకుండా కొందరు పార్టీ వీడు తున్నారు. జమిందార్‌లా అనిల్ మాట్లాడుతున్నాడు. పైసా అవినీతి చెయ్యని వాడు లక్షలు పెట్టి టిడిపి నేతల్ని ఎలా కొంటున్నారని ప్రశ్నించారు. 41, 42 డివిజన్‌లలో టిడిపి బలంగా ఉందని, జకిర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కోటంరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నారాయణని భారీ మెజార్టీతో గెలిపించుకునే వరకు అహర్నిశలు శ్రమిద్దామని పిలుపునిచ్చారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- రొట్టెల పండుగ ఏర్పాట్లపై సమీక్షలో అధికారులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ కోసం వచ్చే భక్తులు అక్కడి నుండి ఏఎస్ పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాను సందర్శిస్తారని, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా మండల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఏఎస్‌పేట మండల అధికారులు, వక్ఫ్ బోర్డు, మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లా డుతూ జిల్లా కేంద్రంలోని బారాషహీద్ దర్గా వద్ద జరిగే రొట్టెల పండుగ కోసం పలు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారన్నారు. రొట్టెల పండుగ కోసం వచ్చిన భక్తులు అక్కడి నుండి నియోజక వర్గంలోని శ్రీ హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గా సందర్శనకు వస్తారన్నారు. దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. దర్గా పరిసర ప్రాంతాల నుండి అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. అంతేకాక వారి కోసం మంచినీటి సౌకర్యం, బస చేసే ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడా లని, అదనంగా మరుగుదొడ్లు ఏర్పాటు, తదితర పనులు చేపట్టాల న్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పారిశుధ్యంపై ప్రధానం గా దృష్టి సారించాలని, నిరంతరం విద్యుత్ ఉండేలా చూడాలని అన్నా రు. ఏ ఏ శాఖల అధికారులు ఏ పనులు చేపడుతున్నారో ముందే సమీ క్షించు కోవాలని, పారిశుధ్యం, పోలీస్ యంత్రాంగం, పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ గురించి వచ్చే భక్తులకు ముందుగానే తెలపాలన్నారు. ఆర్టీసీ అధికారులు అదనంగా బస్సులు నడిపే విధంగా చర్యలు తీసు కో వాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సమయస్ఫూర్తితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట తహశీల్దారు వెంకట రమణారావు, ఎంపీడీఓ భాస్కర్, ఎస్ఐ నరేష్, దర్గా ఈవో హుస్సేన్, ఏఎస్ పేట మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని బాషా, మాజీ ఎంపిటిసి షేక్ షబ్బీర్ బాషా, నెల్లూరు జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ ప్రసిడెంట్ షేక్ షౌకత్ అలీ, అనుమసముద్రం ఉప సర్పంచ్ షేక్ షేరాజ్ అలీ, వైసిపి నాయకులు జిలానీ, చల్లా హరికృష్ణ రెడ్డి, పఠాన్ ఖాదర్ బాషా, పఠాన్ ఖాన్,పఠాన్ నాయబ్ బాషా పాల్గొన్నారు.